క్లుప్తంగా

రైతులను పట్టించుకోని సర్కార్



మాట్లాడుతున్న పేరాడ తిలక్

టెక్కలి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. ఇదే నియోజకవర్గంలో వ్యవసాయశాఖ మంత్రి ఉన్నప్పటికీ యూరియా కూడా సరఫరా చేయలేని దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. నందిగాం పార్టీ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల తొమ్మిదో తేదీన టెక్కలిలో నిర్వహించనున్న ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని తిలక్ కోరారు. అలాగే ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పుల విషయంలో బూత్ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యర్ర చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, నాయకులు చిన్ని జోగారావు, జె.జయరాం, పి.మోహన్‌రావు, ఎ.విష్ణు, బి.గున్నయ్య, ఎ.లోకనాథం, టి.రాజు పాల్గొన్నారు.

చంద్రబాబు నిర్వాకంతో వైద్యానికి ప్రైవేట్ జబ్బు



మాట్లాడుతున్న మోహన్‌రావు

టెక్కలి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగంతో పాటు కీలకమైన వైద్యరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, న్యాయవాది సింగుపురం మోహన్‌రావు మండిపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైద్య విద్యారంగంలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానం ఏమిటని ప్రశ్నించిన చంద్రబాబు ఈ రోజు చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. వైద్య విద్యారంగాన్ని ఏకంగా ప్రైవేటుకు కట్టబెట్టి దోపిడీకి ద్వారాలు తెరిచి, దానికి పీపీపీ అని ముద్దు పేరు పెట్టారని దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని.. అప్పుల్లేని రాష్ట్రాన్ని నిర్మిస్తామని హామీలు గుప్పించిన కూటమి పెద్దలు అధికారంలోకి వచ్చాక విద్యా, వైద్య, తదితర రంగాలను కార్పొరేట్లకు ధారాదత్తం చేసి వారిని మరింత సంపన్నులుగా తీర్చిదిద్దే పనులు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పీపీపీ పద్ధతిలో పది వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తాజాగా ప్రభుత్వం ప్రకటించడం ప్రైవేటీకరణలో భాగమేనన్నారు.

ఇళ్ల స్థలాల కేటాయింపుపై అవగాహన

సంతబొమ్మాళి: మూలపేట పోర్టు నిర్వాసితులకు నౌపడ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఇళ్ల స్థలాల కేటాయింపులపై అవగాహన శుక్రవారం కల్పించారు. ఈ సందర్భంగా టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ.. 506 కుటుంబాలకు 96 క్లస్టర్లుగా ప్లాట్లు కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. శనివారం లాటరీ పద్ధతి ద్వారా నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. అర్‌అండ్‌ఆర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని చెప్పారు. రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఉద్దానం ప్రాజెక్టు నీటిని దేవునల్తాడ నుంచి నిర్వాసితులకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, దేవాలయాలు, కమ్యూనిటీ భవన నిర్మాణానికి టెండర్లు పిలవడం జరిగిందని.. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు.

- గత ప్రభుత్వ హయాంలో సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు
- కూటమి ప్రభుత్వంలో కానరాని సోదాలు
- యథేచ్ఛగా సారా, గంజాయి అక్రమ రవాణా

చెక్ పెట్టేశారు!



అక్కరకు రాని టి.బరంపురం సరిహద్దులోని చెక్ పోస్ట్

ఇచ్ఛాపురం రూరల్:

కూటమి ప్రభుత్వ హయాంలో నిషేధిత పదార్థాల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. గతంలో ఒడిశాకు చెందిన సారా, గంజాయి, విలువైన కలప, ఇసుక వంటి వాటిని సరిహద్దులు దాటించి ఆంధ్రా ప్రాంతానికి సులువుగా తీసుకువచ్చి అక్రమ రవాణా చేసేందుకు 2018 వరకు వ్యాపారులకు లాభసాటిగా ఉండేది. అప్పట్లో సరిహద్దు వ్యాపారులు కోట్ల రూపాయలకు పడగలెత్తారు. ముఖ్యంగా ఆంధ్రా–ఒడిశా గ్రామాలు పక్కపక్కనే ఉండటంతో నాటు సారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు, ఇసుకను దర్జాగా సరిహదు దాటించేవారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు నిర్ణయం తీసుకుంది.

సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు

సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెట్టేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా వ్యాపారులకు చెక్ పెట్టేందుకు గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం 'చెక్ పోస్టు'లు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మాజీ సైనికోద్యోగులకు ఉపాధి కల్పిస్తూ వారిని చెక్ పోస్టుల్లో నియమించింది. ఇచ్ఛాపురం మండలంలో పెద్ద లక్ష్మీపురం, బలరాంపురం, జగన్నాథపురం, టి.బరంపురం, అరకబద్ర, కొళిగాం, బొడ్డఖాళీ, కేధారిపురం గ్రామ సరిహద్దుల్లో, కవిటి మండలం జి.కొజ్జిరియా, బెలంగాం ఆర్‌ఎస్, కరాపాడు, కంచిలి మండలం ఘాటి ముకిందపురం, పోలేరు, కేసరపడ గ్రామ సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసింది. దీంతో 90 శాతం వరకు అక్రమ మద్యం, ఇసుక, కలప రవాణా, గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు వీలుండేది కాదు.



నిరుపయోగంగా ఉన్న అరకబద్ర చెక్ పోస్టు

తరచూ కేసులు నమోదు కావడంతో వ్యాపారుల ఆటలు సాగేవి కావు. ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ చెక్ పోస్టులపై దృష్టి సారించకపోవడంతో మరల అక్రమ రవాణాకు తెర లేచింది. ఒడిశా ప్రాంతంలో నాటు సారా విస్తృతంగా అమ్మకాలు కావడంతో వ్యాపారులు కావళ్లతో, వాహనాలపై నిర్భయంగా రవాణా చేస్తున్నారు. కలప వ్యాపారులు ఒడిశా ప్రాంతంలో కొనుగోలు చేసి రాత్రి సమయాల్లో ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్నారు. గురువారం ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి ఇద్దరు వ్యక్తులు సుమారు 20 కేజీల గంజాయిని దర్జాగా ద్విచక్ర వాహనంపై ఆంధ్రా ప్రాంతంలో ప్రవేశించి రైలు మార్గం ద్వారా మత్తు పదార్థాన్ని తరలించేందుకు ప్రయత్నిస్తుండగా కవిటి మండలం కొజ్జిరియా ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఇదే మాదిరి మూడు సార్లు ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలించినట్లు నిందితులు చెప్పడం విశేషం. గతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. ప్రభుత్వం మరల వీటిని వినియోగంలోకి తీసుకువస్తే సరిహద్దుల్లో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు వీలుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

అధికారుల నుంచి ఉత్తర్వులు రావాలి

గతంలో ఆంధ్రా–ఒడిశా సరిహద్దు గ్రామాల్లో మాజీ సైనికోద్యోగులను నియమించి చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల నాటు సారా, గంజాయి, ఇసుక వంటివి అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడింది. పురుషోత్తపురం 16వ నంబర్ జాతీయ రహదారి వద్ద మినహా ఇంచుమించు సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు మూతపడ్డాయి. అప్పుడప్పుడు మేము సరిహద్దుల్లో గస్తీ కాసి వాహనాలు తనిఖీలు చేస్తుంటాం. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తే తప్పా చెక్ పోస్టులు ఏర్పాటు చేసే అవకాశం లేదు.

– ఇ.శ్రీనివాస్, ఎస్సై, ఇచ్ఛాపురం రూరల్

చెక్ పోస్టులను పునఃరుద్ధరించాలి



ఆంధ్రా–ఒడిశా సరిహద్దుల్లో రెండు ప్రాంతాలకు చెందిన ప్రజలు కలసిమెలసి ఉంటున్నారు. ఈ ప్రాంతాల గుండా ఏ వస్తువులునైనా అక్రమ రవాణా చేసేందుకు వ్యాపారులకు అనుకూలంగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో సరిహద్దు గ్రామాల్లో చెక్ పోస్టులు ఉండేవి. కొంత మేర అక్రమ రవాణాకు వీలుండేది కాదు. ప్రస్తుతం చెక్ పోస్టులు లేకపోవడంతో వ్యాపారులకు ఇష్టారాజ్యంగా ఉంది. మరల చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం ద్వారా అక్రమ తరలింపులను అరికట్టవచ్చు.

– సల్ల దేవరాజు, ఇచ్ఛాపురం

సన్మానం



నందిగాం మండలం కాపుతెంబూరు గ్రామ సచివాలయంలో ఐదేళ్లుగా విధులు నిర్వర్తించి ఇటీవల జరిగిన బదిలీల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లిన సిబ్బందిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. వినాయక నవరాత్రులు సందర్భంగా నారాయణ యువజన సంఘం ఆధ్వర్యంలో సిబ్బందిని సత్కరించి గౌరవించారు. గ్రామ సర్పంచ్ పోలాకి మోహన్‌రావు, చిరంజీవి, జనార్దనరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. –టెక్కలి రూరల్

నేత్రవైద్య శిబిరం



నేత్ర వ్యాధుల పట్ల అశ్రద్ధ తగదని సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి సాంకేతిక సహాయకుడు కిరణ్ అన్నారు. కవిటి మండలం చండిపుట్టుగలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత కంటివైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. 80 మందికి నేత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం కన్వీనర్ ఎన్ని అశోక్, సత్యసాయి భజన మండలి ప్రతినిధులు ప్రియా అప్పలనాయుడు పాల్గొన్నారు. –కవిటి

నూతన కార్యవర్గం



అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గణపతి కోరారు. పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో అంగన్‌వాడీ యూనియన్ డివిజన్ ప్రాజెక్టు మహాసభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా బి.సునీత, కార్యదర్శిగా మంజులాకుమారి, కార్యవర్గ సభ్యులుగా పద్మావతి, కె.సరస్వతి, పి.రాజేశ్వరి, బి.నిర్మల, ఎస్.నిర్మల, జి.నారాయణి, దమయంతి, బోకర సునీత, యు.దానమ్మ, కె.జ్యోతి, బి.చామంతి ఎన్నికయ్యారు. –పలాస

• గురువే ప్రత్యక్ష దైవం

గురువే ప్రత్యక్ష దైవమని వక్తలు అన్నారు. త్రిమూర్తులు..సృష్టికర్త బ్రహ్మకంటే ఉపాధ్యాయుడే గొప్పవాడన్నారు. టీచర్స్ డేను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుడే సమాజ నిర్దేశకులన్నారు. ఈ సందర్భంగా విద్యాబోధనలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి గౌరవించారు. –సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ బోర పుష్ప



ఎంఈవోలు శివరాంప్రసాద్, చిట్టిబాబులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు



వజ్రపుకొత్తూరు రూరల్: జాతీయ అవార్డు గ్రహీత ఎస్పీ కూర్మాచార్యులును సత్కరిస్తున్న దోకులపాడుకు చెందిన పూర్వవిద్యార్థులు



టెక్కలి: నరసింగపల్లి పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ జయమోహన్, ఉపాధ్యాయులు.



కవిటి మండల పరిషత్‌లో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి మండలం గంగరాం పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం



టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులను సన్మానిస్తున్న చైర్మన్ సోమేశ్వర్రావు



కవిటి: బొరివంకలో డాక్టర్ సర్వేపల్లి విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎంఈవో సనపల రామకృష్ణ



సంతబొమ్మాళి: యామలపేటలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

అప్పయ్యదొరకు ఘన నివాళులు



పలాస: అప్పయ్యదొర విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి అప్పలరాజు తదితరులు



టెక్కలి: నందిగాంలో అప్పయ్యదొర విగ్రహానికి నివాళులర్పిస్తున్న పేరాడ తిలక్

పలాస: పార్లమెంటు మాజీ సభ్యుడు హనుమంతు అప్పయ్యదొర హయాంలో పలాసకు మంచి గుర్తింపు వచ్చిందని మాజీమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గలోని అప్పయ్యదొర మార్గ్‌లో శుక్రవారం దొర వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీమంత్రి మాట్లాడుతూ.. రేగులపాడు వద్ద నిర్మాణం జరుగుతున్న మహేంద్రతనయ, ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్మాణంలో అప్పయ్యదొర కీలకభూమిక పోషించారన్నారు. ప్రస్తుత పాలకులు రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి వనరులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అప్పయ్యదొర సమితి అధ్యక్షునిగా, పలాస ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉన్నప్పుడే పలాసకు తగిన గుర్తింపు వచ్చిందన్నారు. ప్రజలకు ఏడాది పొడవున సాగు, తాగునీరు అందించాలనే ఉద్దేశంతో రూపొందించినదే ఆఫ్‌షోర్ రిజర్వాయరని చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌కు రూపకల్పన చేశారన్నారు. ప్రస్తుత పాలకులు రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతు వెంటరావుదొర, హనుమంతు విజయ్‌కుమార్ దొర, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురునాథ్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, పట్టణ కమిటీ అధ్యక్షుడు శిస్టు గోపి, మందస ఎంపీపీ డొక్కర దానయ్య, పురపాలక సంఘం వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, కింతల ధర్మారావు, సనపల సింహాచలం, పిచ్చుక అజయ్, సవర సోమేష్, పి.ప్రసాద్‌రెడ్డి, బమ్మిడి సంతోస్, నర్తు రమణ, ఎం.ఎస్ మూర్తి, పి.కె శ్రీనివాసరావు, చింతాడ గణపతి, మొదలవలస మన్మథరావు, తలగాన శ్రీరాములు, పి.వి.సతీష్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: అప్పయ్యదొర వర్ధంతి సందర్భంగా బెండిగేటు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. బెండి, మహదేవిపురం గ్రామాల్లో కూడా అప్పయ్యదొర విగ్రహాలకు పూలమాలలు వేశారు. జిల్లా ప్రణాళికా బోర్డు మాజీ అధ్యక్షుడు హనుమంతు వెంకటరావు దొర, హెచ్. రామ్మోహన్ దొర, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు తమ్మినేని శాంతారావు, ఇరోతు హేమంత్ రాజు, స్థానిక సర్పంచ్ కె.మల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు ఉరిటి కామేశ్వరరావు ఉన్నారు.

టెక్కలి: టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రతీకగా నిలిచిన వ్యక్తి దివంగత మాజీ ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్యదొర అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా నందిగాంలోని అప్పయ్యదొర విగ్రహానికి నివాళులు అర్పించారు. ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, నాయకులు కురమాన బాలకృష్ణారావు, యర్ర చక్రవర్తి, టి.ఫాల్గుణరావు, జోగారావు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



అగ్గున త్రినాథరావు, ఎస్ఏ ఇంగ్లీష్, జెడ్పీహెచ్ఎస్, కంచిలి



బి.దేవదాసు, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, పి.వై.జి.పుట్టుగ, కవిటి



ఎస్.వి.ప్రసాదరావు, హెచ్ఎం గ్రేడ్-2, జీటీడబ్ల్యూఏఎం, ఎస్.ఎల్.పురం నందిగాం



ఎం.నారాయణమూర్తి, ఎస్ఏ ఇంగ్లీష్, జెడ్పీహెచ్ఎస్, పెద్దతామరాపల్లి, టెక్కలి



డి.శివప్రసాదరావు, ఎస్ఏ పీఎస్, జెడ్పీహెచ్ఎస్, పి.ఎం.పురం, వజ్రపుకొత్తూరు



ఎం.ప్రఫుల్లకుమార్, ఎస్ఏ ఇంగ్లీష్, ఎంపీయూపీఎస్, మూలపేట, సంతబొమ్మాళి



పి.వేణుగోపాల్, ఎస్ఏ పీఎస్, జెడ్పీహెచ్ఎస్, మాణిక్యపురం, కవిటి



బొడ్డ సీతారాము, హెచ్ఎం, గ్రేడ్-2, జీటీడబ్ల్యూఏఎం స్కూల్, బుడంబో, మందస



కె.చంద్రశేఖరం, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, ఈదుపురం, ఇచ్ఛాపురం

జి.నారాయణరావు, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, సింహాద్రిపురం, కోటబొమ్మాళి



పి.శ్రీరామమూర్తి, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, బెంకిలి, సోంపేట



కె.సుందరరావు, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, గెద్దపూరు, మందస



బి.రత్నం, ఎస్ఏ ఎస్ఎస్, జెడ్పీహెచ్ఎస్, లక్ష్మీదాసుపురం, నందిగాం



ఎం.మురళీప్రకాష్, ఎస్ఏ, బీఎస్, జెడ్పీహెచ్ఎస్, పి.కె.పాలెం, కవిటి



శారద చంద్రబెహరా, ఎస్‌జీటీ, ఒరియా, ఎంపీయూపీఎస్, భోగాబని, కంచిలి



పి.శ్రీదేవి, ఎస్‌జీటీ, ఎంపీయూపీఎస్, పలతలగాం, సంతబొమ్మాళి



కె.సాయిరాం, ఎస్‌జీటీ, మోడల్ ప్రైమరీ స్కూల్, దొంకూరు, ఇచ్ఛాపురం

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను శుక్రవారం ప్రదానం చేశారు. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హాజరై గురువులకు పురస్కారాలు ప్రదానం చేసి వారి సేవలను కొనియాడారు.

– శ్రీకాకుళం కల్చరల్



గున్న రాజు, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, లింబగాం, తాళభద్ర, మందస

వి.మోతీలాల్, ఎస్ఏ పీఈ, జెడ్పీహెచ్ఎస్, కత్తులపాలెం, సోంపేట

ఎన్.రమేష్, ఎస్ఏ పీఈ, జెడ్పీహెచ్ఎస్, నందిగాం

ఎం.తోటారావు, ఎస్ఏ పీఈ, జెడ్పీహెచ్ఎస్, మాణిక్యపురం, కవిటి



కె.తేజేశ్వరకుమార్, ఎస్ఏ మ్యాథ్స్, ఎంపీయూపీఎస్, తోటవూరు బి, ఇచ్ఛాపురం